క్లుప్తంగా

పాపయ్యపేటలో హెల్త్ సర్వే



చెన్నారావుపేట : మండలంలోని పాపయ్య పేట గ్రామంలో నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వాహకులు ప్రవీణ్, రాందాస్ మాట్లాడుతూ.. సర్వేలో కుటుంబ యజమాని పేరుతో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసి వైద్యపరీక్షలు నిర్వహిస్తామన్నారు. వైద్యం అందించే వైద్యాధికారులకు ఈ సర్వే వివరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ సర్వేలో నవీన్, జాటోత్ యాకూబ్, ఆశ వర్కర్ అబ్బదాసి రమ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌కు మద్దతు



నర్సంపేట : నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్‌కు వ్యతిరేకంగా అవిశ్వాసంలో పాల్గొన్న 11వ వార్డు కౌన్సిలర్ గంప సునీతగౌడ్‌కు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు పట్టణ అధ్యక్షుడు గండి యాదగిరిగౌడ్ అధ్యక్షతన బుధవారం పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. పార్టీలకతీతంగా కౌన్సిలర్లు సునీతగౌడ్‌కు మద్దతు ప్రకటించాలని కోరారు. గోపగాని వెంకట్‌గౌడ్, గంప రాజేశ్వర్, మచ్చిక రాజు, మద్దెల సాంబయ్య, బొడిగే మల్లేషం, గంప రామకృష్ణ, బొడిగే శ్రీకాంత్ పాల్గొన్నారు.

పీపీకి సన్మానం



పర్వతగిరి : మండల కేంద్రానికి చెందిన ముఖ్యమైన రెండు కేసుల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.సత్యనారాయణ ముగ్గురికి కఠిన కారాగార శిక్ష పడేలా తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా పర్వతగిరి సీఐ ఎ.శ్రీనివాస్, ఎస్సై వీరభద్రరావు, కోర్టు డ్యూటీ ఆఫీసర్ పి.మోహన్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎం.వెంకటస్వామిలు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను బుధవారం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

అయోధ్య అక్షింతలకు పూజలు

సంగెం : మండలంలోని చింతలపల్లి భవాని శంకరాలయంలో అయోధ్య రాముడి అక్షింతలకు పూజారి సముద్రాల సుదర్శనాచార్యులు బుధవారం ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. అక్షింతలను ఇంటింటికి గురువారం వితరణ చేస్తామని సర్పంచ్ ఇండ్ల రవికుమార్ తెలిపారు. చైర్మన్ ఇండ్ల శ్రీనివాస్, ఎంపీటీసీ పావని, ఉప సర్పంచ్ బండి రాధిక, నాయకులు చింతల నరసయ్య, కుందారపు శ్రీను, నాగరాజు, గంగాధర్, రవికుమార్, కృష్ణ, సాంబరాజు, రవీందర్ పాల్గొన్నారు.

రాములోరి అక్షింతల వితరణ

పర్వతగిరి : మండలంలోని ప్రతి కుటుంబానికి అయోధ్య రామజన్మభూమి పూజిత అక్షింతలను ఈనెల 15వరకు వితరణ చేస్తామని విశ్వ హిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి నందాల చందర్‌బాబు తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో రామాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయోధ్య అక్షింతల వితరణ బాధ్యతల కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా చింతకుంట్ల మల్లికార్జున్, ధర్మకర్తలుగా పిన్నింటి సునీల్ రావు, చింతపట్ల సుభాషిణి, రంగారావు, ప్రతాప్‌రెడ్డిని నియమించారు.

మాజీ ఎంపీటీసీ మృతి



నర్సింగం (ఫైల్)

గీసుకొండ : మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ గడ్డం నర్సింగం (58) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. కొంత కాలంగా ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతుండగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య చంద్రకళ, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కాగా బాధిత కుటుంబ సభ్యులను సర్పంచ్ బోడకుంట్ల ప్రకాశ్, తుమ్మనపల్లి శ్రీనివాస్, చాడ కొమురారెడ్డి, శ్రీనివాస్, లక్కర్సు రవికుమార్, గటికె నాగరాజు పరామర్శించారు.

టేకు కలప పట్టివేత

రాయపర్తి : టేకు కలపను ఫారెస్ట్ అధికారులు పట్టుకున్న ఘటన బుధవారం జరిగింది. ఫారెస్ట్ స్క్వాడ్ ఆఫీసర్ వెంకట్ కథనం ప్రకారం.. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కొందరు టేకు కలపను ఆటోలో వర్ధన్నపేటకు తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. రాయపర్తి మండల కేంద్రంలోని ఓ సామిల్‌కు తరలించి వివరాలు సేకరించామన్నారు. టేకు కర్రకు అనుమతి లేదని గుర్తించి రూ.5వేల జరిమానా విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

నర్సంపేట: పూలమాల వేసి నివాళులర్పిస్తున్న వంగాల రాగసుధ



గీసుకొండ : ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో..



నర్సంపేట: నివాళులర్పిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్



మానవతామూర్తి 'సావిత్రిబాయి'

నర్సంపేట : భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, మహిళల్లో చైతన్యం నింపడానికి కృషి చేసిన మానవతా మూర్తి సావిత్రిబాయి పూలే అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలో బుధవారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటు పడిన మహిళా చైతన్యమూర్తి సావిత్రిబాయి అని తెలిపారు. మనువాద బానిస సంకెళ్ల నుంచి మహిళలను స్వేచ్ఛ వాయువులోకి తీసుకువచ్చి ఆడపిల్లల చదువుల కోసం నిరంతరం పాటు పడిన మహిళా మూర్తి సావిత్రిబాయి అని అన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని జ్యోతిరావు పూలే సెంటర్‌లో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండాల మదన్‌కుమార్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నర్సంపేట పట్టణంలోని మార్క్స్ కాలనీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగాల రాగసుధ సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పట్టణంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మహిళల విద్యకు బీజం నాటిన సావిత్రిబాయి : బీజేపీ రాష్ట్ర నాయకుడు విజయ్‌చందర్‌రెడ్డి

గీసుకొండ : మహిళలకు విద్య అవసరమని, తద్వారానే వారు సమాజంలో ముందుకు సాగుతారని నమ్మి వారికి బోధన చేసిన సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు, పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్‌తో కలిసి నివాళులర్పించి ఆయన మాట్లాడారు. ఎన్నో అవమానాలను భరించి, మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే ఎంతో కష్టపడ్డారన్నారు. ఆమె స్ఫూర్తితోనే మహిళా లోకానికి విద్యపై ఆసక్తి పెరిగిందన్నారు. పీఎం మోదీ మహిళా విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీటూరి అశోక్, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్, జిల్లా కార్యదర్శులు మొలుగూరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతికుమార్, ముల్క ప్రసాద్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



నల్లబెల్లి: సావిత్రిబాయి పూలే వేషధారణతో విద్యార్థిని

పర్వతగిరిలో..

పర్వతగిరి : మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, రాష్ట్ర మహిళా సంఘం నాయకురాలు పంజా కల్పన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, తెలంగాణ అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు తాటికాయల నర్సయ్య, రైతు సంఘం నాయకులు ఎన్నమనేని వెంకటేశ్వర్‌రావు, ప్రజా సంఘాల నాయకులు జంగిలి యాకూబ్, బొట్ల భాస్కర్, కట్ట వీరభద్రయ్య, హర్షం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయినులు జి.సునీత, మారం రోజారాణి, జి.మమత, కె.రోహిణీదేవి, వి.ఉమాదేవి, బి.స్వర్ణలత, జి.శోభను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు గారె కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు ఎస్వీబీ శర్మ, జి.ప్రవీణ్‌రెడ్డి, దేవేందర్, విక్రమ్ పాల్గొన్నారు.

ఆదర్శనీయం.. సావిత్రిబాయి పూలే



నర్సంపేట: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



రాయపర్తి: మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



నల్లబెల్లి: ఎస్‌ఓ సునీతను సన్మానిస్తున్న స్వప్న

నల్లబెల్లి : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని బీఎస్పీ, ఏబీఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బీఎస్పీ నర్సంపేట డివిజన్ మహిళా కన్వీనర్ గాదం స్వప్న, ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, ఎస్‌ఓ సునీత సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే మహిళల కోసం చేసిన కృషిని కొనియాడారు. అనంతరం ఎస్‌ఓ సునీతను స్వప్న శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



నర్సంపేట: నివాళులర్పిస్తున్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్



నివాళులర్పిస్తున్న గుండాల మదన్‌కుమార్



నివాళులర్పిస్తున్న బీసీ కులాల ఐక్య వేదిక నేతలు



పర్వతగిరిలో దళిత, ప్రజా సంఘాల నాయకులు

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం



బాధ్యతలు స్వీకరించిన డివిజన్ కమిటీ బాధ్యులు

నర్సంపేట : రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ నూతన కమిటీ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు పట్టణంలోని డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తోట సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడు గంధం నరేందర్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా, కోశాధికారి కురుమగడ్డ రవి ప్రమాణ స్వీకారం చేశారు. వీరితో పాటు డివిజన్ ఉపాధ్యక్షుడు పబ్బ రమేష్, బాల్నె లింగం, జంగా రాజిరెడ్డి, జూలూరి వేణు, మద్దెనపల్లి సత్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీ భూస ఈశ్వరప్రసాద్, జాయింట్ సెక్రటరీ మార్త మార్కండేయ, శ్రీరామ్ కిరణ, ఈసీ మెంబర్స్ ఉటుకూరి సాంబయ్య, చింతకింది తిరుపతి, పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, మామిండ్ల వీరారెడ్డి, గొల్లపూడి కృష్ణ, ఎండీ. ఖలీల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని శాలువాతో సత్కరించారు.

అయ్యప్ప గ్రామ సంకీర్తన



గ్రామ సంకీర్తనలో పాల్గొన్న స్వాములు

సంగెం : మండలంలోని గుంటూరుపల్లిలో అయ్యప్పస్వామి గ్రామ సంకీర్తన, పల్లకి సేవ ఊరేగింపును కనుల పండువగా నిర్వహించారు. బుధవారం గురుస్వాములు దండ నరేష్, ఎల్లలసిరి సురేష్ ఆధ్వర్యంలో గ్రామ సంకీర్తను నిర్వహించారు. రామ జన్మభూమి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను గ్రామస్తులకు వితరణ చేశారు. కోయ కమలాకర్, మందలపు జగదీశ్వర్, గుమ్మడి వెంకటేశ్వర్‌రావు, కోనకంచి శ్రీకాంత్, నవీన్, గోపాలపు రాధ, కృష్ణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

పర్వతగిరి : మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలో మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను బుధవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కూసం రామచందర్, నాయకులు గొడుగు భిక్షపతి, పెద్దతండా గ్రామఅధ్యక్షుడు రాములు, పోకల శంకర్, దయాకర్, అన్నారం గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజా ప్రభుత్వం



నల్లబెల్లి: రుద్రగూడెంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట రూరల్ : కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజల ప్రభుత్వమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని మహేశ్వరం, ఇటుకాలపల్లి, ఆకులతండా, గురజాల గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు బుధవారం నిర్వహించగా ఎమ్మెల్యే పాల్గొని దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తుల స్వీకరణను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతె కళావతి, జెడ్పీటీసీ కోమండ్ల జయమ్మ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను విస్మరించిన బీఆర్‌ఎస్

నర్సంపేట : జైలు జీవితం గడిపిన ఉద్యమకారులను సైతం బీఆర్‌ఎస్ ప్రభుత్వం విస్మరించిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 13, 14, 15, 16డివిజన్లలో బుధవారం ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే ప్రజా పాలన తీసుకువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు సంపూర్ణ సహకారం లభిస్తుందని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని అశోక్‌నగర్, బుధరావుపేట గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌నగర్‌లో ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. సమావేశంలో తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీఓ సుమణవాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అందిస్తాం: మాధవరెడ్డి

నల్లబెల్లి : అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. మండలంలోని రుద్రగూడెంలో బుధవారం జరిగిన ప్రజా పాలనలో అభయహస్తం గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంపీఓ కూచన ప్రకాశ్, వైస్ ఎంపీపీ గందె శ్రీలత, సర్పంచ్ మల్లాడి కవిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి, ప్రజా పాలన టీం సభ్యులు పరమేశ్వర్, ఎండీ అబీద్‌అలీ, శిరిషా తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండలంలోని గన్నారం గ్రామంలో ఆరుగ్యారంటీ పథకాల కోసం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల భాస్కర్, మండల వ్యవసాయాధికారి గుమ్మడి వీరభద్రం, బీఆర్‌ఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చెట్టి ఎల్లేష్, జనగం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

10,545కి చేరిన ప్రజాపాలన దరఖాస్తులు

సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేట, కాపులకనిపర్తి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. మండలంలో ఐదో రోజు బుధవారం వరకు 10,545 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళావతి సర్పంచ్‌లు పోతుల ప్రభాకర్, గోపాల్‌రావు, ఎంపీటీసీలు పద్మ, బాలకృష్ణ, తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీఓ కొమురయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

వర్ధన్నపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వర్ధన్నపేట మున్సిపల్ చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ, కమిషనర్ జోనా అన్నారు. బుధవారం పట్టణంలోని 9వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలో పాల్గొని వారు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. తొలుత ముఖ్యమంత్రి సందేశాన్ని టీమ్ లీడర్ అధికారి రాంనర్సయ్య చదివి వినిపించారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మంచాల రామకృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



వర్ధన్నపేట: ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపిస్తున్న వ్యవసాయ అధికారి రాంనర్సయ్య



రాయపర్తి: గన్నారంలో ఏఓ వీరభద్రం



చెన్నారావుపేట: ప్రజా పాలన దరఖాస్తు పత్రాలను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ రాంరెడ్డి

కొనసాగుతున్న ప్రజాపాలన

పర్వతగిరి : మండలంలోని పర్వతగిరి, ఏనుగల్, అన్నారం షరీఫ్ గ్రామాల్లో బుధవారం ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, తహసీల్దార్ వెంకటస్వామి, ఏఓ ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

చెన్నారావుపేట : మండలంలోని గ్రామసభలో అభయహస్తం పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని జెడ్పీ సీఈఓ రాంరెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని, బాపునగర్, బోడ మాణిక్యంతండా, పదహారుచింతల్ తండాల్లో గ్రామ సభలను ఆయన బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ, తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీడీఓ భారతి, ఎంపీఓ శ్రీధర్‌రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ మంగీలాల్, సర్పంచ్ మంగమ్మ, బోడ ఆనంద్, కార్యదర్శులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి, తిమ్మంపేట, మహ్మదాపురం, లక్ష్మీపురం గ్రామాల్లో బుధవారం ప్రజా పాలన గ్రామసభల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు పెండ్యాల మమతరాజు, మోడెం విద్యాసాగర్, తోట్ల నీలవేణి, పాండవుల సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా అధికారులు ప్రజలనుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, ఏఓ దయాకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి

- నూతన గ్రామ పంచాయతీల్లో రేషన్ షాపులు ఏర్పాటు చేయాలి
- 201 యూనిట్ల విద్యుత్ వాడుకుంటే మొత్తం కరెంట్ బిల్లు చెల్లించాలి
- సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



మండల సభలో మాట్లాడుతున్న ఎంపీపీ కళావతి

సంగెం : గత ప్రభుత్వంలో చేపట్టిన మిషన్ భగీరథ, ఈజీఎస్ సీసీ రోడ్లు తదితరాలకు సంబంధించిన బిల్లులు, గృహలక్ష్మి ఇళ్లకు సంబంధించిన బిల్లులు ఇప్పించాలని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కోరారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కళావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు 200 యూనిట్ల లోపు మాత్రమే విద్యుత్ ఉచితమని అంతకంటే ఒక యూనిట్ వాడుకున్నా మొత్తం 201 యూనిట్లకు చార్జ్ చెల్లించాల్సి ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ తిరుపతి రెడ్డి సమాధానమిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఇతరులు కరెంట్ మీటర్లు బిగించుకుని ఉచిత విద్యుత్‌ను వినియోగించుకోవాలని కొత్త మీటర్ కోసం ఎస్సీలు రూ.1,100, బీసీలు రూ.1,800లు మీసేవలో చెల్లించాలని ఏఈ కోరారు. చింతలపల్లి బీసీ కాలనీలో ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించడానికి డబ్బులు చెల్లించామని ఎంపీటీసీ పావని అడుగగా చెల్లించిన డబ్బులు తమ శాఖకు జమ కాలేదని కాగానే తొలగిస్తామన్నారు. పలువురు సభ్యులు నూతన పంచాయతీల్లో రేషన్‌షాపులు ఏర్పాటు చేసి ప్రజలు దూరం వెళ్లకుండా చూడాలని కోరడంతో తీర్మానం చేశారు. అలాగే మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయం అద్దె భవనంలో నిర్వహిస్తున్నామని గతంలో ఇచ్చిన మాట ప్రకారం పాత జీపీ భవనాన్ని గ్రంథాలయానికి కేటాయించాలని లైబ్రేరియన్ రామచంద్రం సభకు నివేదించారు. సీసీ రోడ్ల బిల్లులు రావాలంటే గతంలోనే మెటీరియల్ కంపోనెంట్ 40 శాతానికి మించి 46 శాతం వరకు చెల్లింపులు జరిగాయని గ్రామాల్లో జాబ్ కార్డులు ఉన్న ప్రతి కూలి పనులకు వచ్చేలా ప్రజాప్రతినిధులు చూడాలని ఎంపీడీఓ రవీందర్ కోరారు. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంలో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మేదరుల సమస్యలు పరిష్కరించాలి

వర్ధన్నపేట : మేదర కులవృత్తి చేస్తు ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్నారని వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మేదర సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రతాపగిరి గోవర్ధన్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును కోరారు. బుధవారం మేదర సంఘం-2024 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే, మేదర సంఘం ప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు దీకొండ ఉపేందర్, భిక్షపతి, గౌరవ అధ్యక్షుడు ప్రతాపగిరి గణేష్, ప్రతాపగిరి ప్రభాకర్, బొమ్మిడి సోమయ్య, సాంబయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.



వర్ధన్నపేట: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

క్యాలెండర్ ఆవిష్కరణ

నర్సంపేట : పట్టణ రెడ్డి సంక్షేమ పరపతి సంఘం ఆధ్వర్యంలో బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి, కంది గోపాల్‌రెడ్డి, ఎర్ర యాకూబ్‌రెడ్డి, బొమ్మనపల్లి కేశవరెడ్డి, బొద్దిరెడ్డి నర్సింహారెడ్డి, గోగుల ప్రతాపరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.